Publication: Sakshi                    Date: Sunday, 21st December, 2014

Edition: Vijayawada

# సృజనాత్మకశక్తిని వెలికితీస్తున్న 'ఇండియాఫస్ట్'

వన్‌టౌన్ : విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని వెలికి తీసేందుకు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ హ్యాపీ ఇండియా పేరుతో కృషి చేస్తుందని ఆ సంస్థ నేషనల్ హెడ్ సతీష్‌బాబు అన్నారు. ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రాబ్యాంక్ జోనల్ కార్యాలయంలో హ్యాపీ ఇండియా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వివిధ విద్యాసంస్థలకు చెందిన ఆరు నుంచి పది తరగతులు చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. సతీష్‌బాబు మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాయని తెలిపారు. దేశ వ్యాపితంగా 15 నగరాలతో పాటుగా విజయవాడలో కూడా శని, ఆదివారాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థుల నుంచి వారి వినూత్న ఆలోచనలను, పరిష్కారాలను స్వీకరించి వారిని డిసెంబర్ 22వ తేదీ వరకూ దేశ వ్యాపితంగా 25 ఆలోచనా టీంలను ఎన్నిక చేస్తామని చెప్పారు. ఈ బృందాలకు రూ.25 వేల చొప్పున నగదు బహుమతులను అందించనున్నట్లు వివరించారు. ఆంధ్రాబ్యాంక్ డీజీఎం జీఎస్‌వీ కృష్ణారావు, ఏజీఎంలు ఎన్ఎస్ఎం రెడ్డి, జీవన్‌ప్రకాష్, ఇండియాఫస్ట్ యూనిట్ హెడ్ ఉమాశంకర్, గ్రూప్ హెడ్ సాయిప్రకాష్ పాల్గొన్నారు.



విద్యార్థుల నుంచి సమాధానాలు రాబడుతున్న ఏజీఎం ఎన్ఎస్ఎం రెడ్డి తదితరులు

A Joint Venture of
Bank of Baroda   Legal & General   Andhra Bank